క్లుప్తంగా

తెనాలిలో కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

తెనాలి అర్బన్: తెనాలి పట్టణంలో వార్డు వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతూ ఉన్నాయి. బుధవారం తెనాలి పట్టణంలోని పలు సచివాలయాలకు చెందిన 17మంది తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. వాటిని సచివాలయ అడ్మిన్‌లకు అందజేశారు. పినపాడు–1 సచివాలయ పరిధిలో 1, భవనం వారి వీధి సచివాలయం పరిధిలో 5, నాజర్‌పేట–2 పరిధిలో 7, రామలింగేశ్వరపేట పరిధిలో నలుగురు వలంటీర్లు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. రాజీనామాలను ఆమోదించినట్లు కమిషనర్ బండి శేషన్న తెలిపారు.

నేడు తెనాలి మండలంలో రోడ్ షో

తెనాలి అర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు తెనాలి మండల పరిధిలోని చావావారిపాలెం, అంగలకుదురు, సంగంజాగర్లమూడిలో రోడ్డు షో నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. రోడ్డు షోలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చిన్నారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



తెనాలి అర్బన్: మైకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ సోకిన కుటుంబాల్లోని చిన్నారులకు బుధవారం నిత్యావసర వస్తువులు, స్టీల్ బాక్స్‌లను ఐతానగర్‌లోని సంస్థ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైకా మినిస్ట్రీస్ చైర్‌పర్సన్ పాముల రవికుమారి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎంవో జంగం శ్యామ్, మన్నవ రామకృష్ణ, అక్కిదాసు కిరణ్‌కుమార్, ఎ.అనిల్‌కుమార్, పాముల జస్టిస్, రిచర్డ్, అనూష, సునీల్, రూజ్‌వెల్ట్, రూతమ్మ, మాధురి పాల్గొన్నారు.

సంక్షేమ కల్పనలో వివక్ష చూపని ప్రభుత్వం



ఖాజీపేట ప్రచారంలో కిలారి లక్ష్మీసరస్వతి, అన్నాబత్తుని పుష్ప, మహిళా నేతలు



ఇంటింటి ప్రచారం చేస్తున్న సత్యనారాయణచౌదరి, పార్టీ నేతలు



కొత్త బొమ్మువారిపాలెంలో ఎన్నికల పచారం చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు అఖిల్ గణేష్

ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి సతీమణి కిలారి లక్ష్మీసరస్వతి, ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి అన్నాబత్తుని పుష్ప

తెనాలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, తెనాలి అసెంబ్లీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ విజయాన్ని కాంక్షిస్తూ మహిళా నేతలు బుధవారం సాయంత్రం రూరల్ మండలం ఖాజీపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కిలారి వెంకట రోశయ్య, సతీమణి కిలారి లక్ష్మీసరస్వతి, కుమార్తె కిలారి విజయసాయి, శివకుమార్ సతీమణి అన్నాబత్తుని పుష్ప నేతృత్వంలో మహిళా నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని చెప్పారు. 12 వేల ఓటర్లున్న కొలకలూరు గ్రామానికి ఎమ్మెల్యే శివకుమార్ రూ.105 కోట్ల సంక్షేమాన్ని అందించారని అన్నాబత్తుని పుష్ప వెల్లడించారు. కొలకలూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రసాదం సురేష్, ఎంపీటీసీలు చెక్కా సీతమ్మ, కాలిశెట్టి ఫణికుమార్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ ప్రసాదం బాలగురవమ్మ, తెనాలి మున్సిపల్ వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ కావేటి నిర్మల, పట్టణ 39వ వార్డు గెద్దేటి ఝాన్సీవాణి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పినపాటి అనిల్‌కుమార్, తన్నీరు శ్రీనివాసరావు, పామర్తి సుబ్బారావు, గోపిశెట్టి వెంకయ్య, పోలిశెట్టి శివశంకర్, ఎల్‌బీసీ చిన్ని, షేక్ ఖాజావలి, షేక్ అజ్మల్, వీరమల్ల కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సమ న్యాయం

తెనాలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణ చౌదరి అన్నారు. రూరల్ మండల గ్రామం గుడివాడలో బుధవారం సాయంత్రం ఆయన పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారికి గత ఐదేళ్లలో అందించిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చౌదరి మాట్లాడుతూ ముందెన్నడూ లేనంతగా గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, బురదగుంట రమేష్, కడియాల శివరామబ్రహ్మం, కంచర్ల మరియమ్మ, బుంగ లలితకుమారి, కొలకలూరు బుచ్చయ్య, బురదగుంట చినదావీదు, పాలపర్తి చైతన్య, బురదగుంట బోసు, రుద్రపాటి నాగేంద్రం, బుంగ నరేష్, అలీనగర్ బాషా తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

కొత్త బొమ్మువారిపాలెం(కొల్లిపర): నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలు రూపొందించి అందచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని అఖిల్‌గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొత్తబొమ్మువారిపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, సర్పంచ్ పిల్లి రాధిక, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జొన్నల శివారెడ్డి, మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు భీమవరపు చిన్న రామిరెడ్డి, భీమవరపు రవీంద్రరెడ్డి, బొమ్ము శివనాగిరెడ్డి, బొమ్ము లక్ష్మారెడ్డి, బొమ్ము శివనాగిరెడ్డి, బొమ్ము సోమిరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, పిల్లి గంగాధర్, అరుమళ్ల కృష్ణారెడ్డి, కళ్ళం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో హక్కులు సాధించవచ్చు

సిఐటియు జిల్లా నాయకులు ములకా శివసాంబిరెడ్డి



మే డే వేడుకల్లో పాల్గొన్న సిఐటియు నాయకులు

కొల్లిపర: కార్మిక వర్గ ఐక్యతతోనే హక్కులు సాధించు కోవచ్చని సిఐటియు జిల్లా నాయకులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. బుధవారం మేడే సందర్భంగా మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయం ఎదురుగా కార్మికుల మేస్త్రీ గోదా సుందరరావు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్మికులు, సిఐటియు నాయకులు మేడే పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కోట చంద్రశేఖర్, షేక్ జాన్ భాషా, మల్లోల రమేష్, బత్తుల సుబ్బారావు, గోదా ధనమ్మ, మల్లోల వీరకుమారి, ఎం.మల్లేశ్వరి, కొల్లిపర వీరయ్య, పొత్తూరి ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు. కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో మే డే దినోత్సవం సందర్భంగా సర్పంచ్ పిల్లి రాధిక, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, పిల్లి గంగాధర్ కార్మికులకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందజేశారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి అర్బన్: ముక్కోలు చంద్రయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు ఎం.మహేష్, ఎం.వెంకటేష్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చినరావూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆకుల సాయి, తోట సాంబశివరావు, కుర్రా గోపి, ఆకుల గోపి, నాగిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న మహేష్, సాంబశివరావు

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పి. రాజశేఖర్



మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజశేఖర్

తెనాలి రూరల్: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఏ విధమైన ప్రలోభాలకు, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛ గా వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ విభాగం) పి. రాజశేఖర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, తెనాలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డి. శ్రీనివాసులు ఆదేశాల మేరకు బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. స్థానిక చినరావూరు పార్కులో జరిగిన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తప్పక తెలుసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడంలో న్యాయ సేవాధికార సంస్థలు విస్తృతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరికీ హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని, వాటిని సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని చెప్పారు. అలానే కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె అనూష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్ ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు, వన్ టౌన్ పోలీసులు, పారా లీగల్ వలంటీర్ యర్రంశెట్టి అనిల్ కుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది షేక్ మహబూబ్, విజయ్ పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తంతో అగ్రవర్ణ పేదలను ఆదుకున్నాం

20వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శివకుమార్



ఓటరుకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి అసెంబ్లీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కోరారు. పట్టణంలోని 20వ వార్డులో బుధవారం ఆయన పలువురి ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరిని పేరుతో పలకరిస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. తనపై నమ్మకముంచి గత ఎన్నికల్లో గెలిపించినందుకు అందరికీ అందుబాటులో ఉన్నాననీ, నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమాన్ని, ఇళ్లస్థలలను పంపిణీ చేసినట్టు గుర్తుచేశారు. ఈబీసీ నేస్తం పథకం కింద అగ్రవర్ణాల్లోని పేదలకు ఏటా రూ.15 వేల ఆర్థికసాయం చేసినట్టు చెప్పారు. ఇందులో ఆర్య వైశ్యులకు గణనీయం సంఖ్యలో ఈబీసీ నేస్తం సాయం చేయమే కాకుండా వారిలోని పేదలకు ఇళ్లస్థలాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లస్టర్–1 అధ్యక్షుడు మద్దాళి శేషాచలం, తెనాలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, గొడవర్తి సాయిహరేరామ్, వుప్పల వరదరాజులు, గ్రంధి సేతుమాధవరావు, కొల్లా గురునాధగుప్తా, బైనా శ్రీనివాసరావు, కనమర్లపూడి సుబ్రహ్మణ్యం, నాళం రజని, చేనేత సంఘం అధ్యక్షురాలు దామర్ల విజయరాణి, షేక్ గఫూర్, షేక్ జాకీర పాల్గొన్నారు.

కేఎల్‌యూ అధ్యాపకులకు పురస్కారాలు

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వ విద్యాలయంలో నలుగురు మహిళా అధ్యాపకులకు ఇన్‌స్పైరింగ్ ఉమెన్ అవార్డులు లభించినట్లు విశ్వవిద్యాలయ వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోర్త్ స్ట్రీక్స్ ఎడ్యుకేషన్ అనే సంస్థ తమ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న నలుగురు మహిళా అధ్యాపకులకు ఇన్‌స్పైరింగ్ ఉమెన్ అవార్డులను అందజేసిందని తెలిపారు. ఈ అవార్డులను అందుకున్న వారిలో స్టూడెంట్స్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూతు రమ్య, ఐక్యు ఏసి అసోసియేట్ డీన్ డాక్టర్ పి.లక్ష్మి ప్రసన్న, సీఎస్ఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.విద్యుల్లత, సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ సాగర ఇమాంబిలకు పరిశోధనలు, అకడమిక్‌ల రంగాలలో కృషి చేసినందుకు ఈ అవార్డులు లభించాయని తెలిపారు. అవార్డులు లభించిన అధ్యాపకులను వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు అభినందించారు.



- డెల్టా ముఖద్వారం తెనాలి
- సుదీర్ఘ చరిత్ర సొంతం..
- సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమానికి కేంద్రం
- ఆంధ్రా ప్యారిస్‌గా కీర్తి
- రాజకీయ ఉద్దండులకు నెలవు
- ఇక్కడ గెలిచే పార్టీదే రాష్ట్రంలో అధికారం!
- వైఎస్సార్ సీపీ హయాంలో సంక్షేమం, అభివృద్ధి పరవళ్లు
- డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా నియోజకవర్గంలో రూ. 2342.54 కోట్లు పంపిణీ



మున్నంగిలోని రైతుభరోసా కేంద్రం

కళల కాణాచి.. రాజకీయ చైతన్య దీప్తి

తెనాలి: తెలుగువారి ప్రభాతగీతం తెనాలి. అనేక భావ, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, సంస్కరణ, పునర్వికాస ఉద్యమాల ఆవిర్భావంలో తెలుగునాట ప్రధాన భూమిక వహించింది. ఎన్నో తాత్విక, సిద్ధాంత భావధారలు ఈ నేలనుంచి ప్రవహించాయి. గత శతాబ్ది తొలి అర్థ భాగం సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమానికి కేంద్రంగా ఉంది. ఏ కొత్త ఆలోచనాధార వచ్చినా, ఏ సామాజిక/రాజకీయ ఉద్యమం వచ్చినా వాటి ప్రతిధ్వనులు తప్పనిసరిగా తెనాలిలో వినిపించేవి.. రాజకీయంగా ఏ కొత్త పార్టీ/సిద్ధాంతం ఆవిర్భవించినా తెనాలిలో జెండా పట్టేవాడు ఒకడుంటాడని ప్రతీతి. సాహిత్యం, కళల కేంద్రంగా తెనాలిని ఆంధ్రాప్యారిస్‌గానూ పిలుస్తారు.

సుదీర్ఘ చరిత్ర సొంతం..

..తెనాలికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. తొలుత శాతవాహనుల పాలనలో, తర్వాత చోళ దేశాధిపతుల రాజ్యంలో కొనసాగింది. అనంతరం గజపతి రాజులు, కాకతీయులు, చాణక్యులు. కొండవీటి రెడ్డిరాజులు, వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు పాలనలో ఉన్న ఆధారాలున్నాయి. కృష్ణాతీర పరివాహక ప్రాంతంలో ఉన్నందున అప్పట్నుంచే జనావాసమైంది. ప్రాచీన సుమేరియన్ సంస్కృతి ప్రభావం కలిగిన గ్రామనామంతోనే ఇప్పటికీ కొనసాగుతోంది. బ్రిటిష్ పాలనాకాలంలోనే అంటే 20వ శతాబ్దం ప్రారంభంలోనే తెనాలి అభివృద్ధికి బీజం పడింది. పరిపాలనా సౌలభ్యమైన మార్పులతో రకరకాలుగా మారుతూ వచ్చింది. 1901 వరకు తెనాలి రేపల్లె తాలూకాలో ఉండేది. 1909 అక్టోబరు ఒకటిన అయితానగర్, పినపాడు, చినరావూరు గ్రామాల్ని కలుపుతూ తెనాలికి మున్సిపాలిటీ హోదా కల్పించారు. 1911లో తెనాలి కేంద్రంగా రేపల్లె, పొన్నూరు, బాపట్లతో కలిసి రెవెన్యూ డివిజనుగా ఆవిర్భవించింది. తెనాలికి గల ప్రాధాన్యత, జనాబాను పరిగణనలోకి తీసుకుని 1961 మార్చి 16న స్పెషల్‌గ్రేడ్ హోదా కల్పించారు. ప్రస్తుతం సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉంది.

గెలుపు సెంటిమెంట్..!

..1952 నుంచి జరిగిన ఇప్పటివరకు 15 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు విజయం సాధించింది. టీడీపీ 5 సార్లు గెలుపొందగా, జనతా పార్టీ ఒకసారి, ఇండిపెంటెండ్ అభ్యర్థి ఒకసారి గెలుపొందగా, 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ విజయం సాధించారు. తెనాలిలో ఏ పార్టీ అభ్యర్థి అయితే గెలుస్తారో... అదే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది అనే నమ్మకం రాజకీయుల్లోనే కాదు....సాధారణ ప్రజల్లోనూ ఉంది. దానికి తగ్గట్టుగానే ఇక్కడ్నుంచి గెలిచిన అభ్యర్థి పార్టీనే ఇప్పటివరకు అధికారాన్ని చేపడుతూ ఉండటం ఆ నమ్మకాన్ని బలపరుస్తోంది.

రాజకీయ నేపథ్యం..

..స్వాతంత్ర్యం వచ్చాక 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో 62,455 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలపాటి వెంకట్రామయ్య కృషీకార్ లోక్ పార్టీ అభ్యర్థి ఆర్ సత్యనారాయణపై 8,092 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 1955, 1962 ఎన్నికల్లోనూ ఆలపాటి వెంకట్రామయ్య సీపీఐ అభ్యర్థి రావి అమ్మయ్యపై విజయం సాధించారు. వరుసగా మూడుసార్లు గెలుపొందిన ఆలపాటి వెంకట్రామయ్య మంత్రిగానూ చేశారు. 1967 ఎన్నికల్లో ఆలపాటి వెంకట్రామయ్య కుమార్తె దొడ్డపనేని ఇందిర కాంగ్రెస్ అభ్యర్థిగా విజయకేతనం ఎగురవేశారు. తర్వాత 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను నన్నపనేని వెంకట్రావుకు కేటాయించటంతో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన దొడ్డపనేని ఇందిర 5,753 ఓట్లతో విజయహాసం చేశారు. మూడోపర్యాయం జనతా పార్టీ అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి నన్నపనేని వెంకట్రావుపై దొడ్డపనేని ఇందిర గెలిచారు. ఆవిధంగా ఆలపాటి వెంకట్రామయ్య, ఆయన కుమార్తె దొడ్డపనేని ఇందిరలు చెరొక మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం విశేషం. తెలుగుదేశం ఆవిర్భవించాక 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అన్నాబత్తుని సత్యనారాయణ, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి దొడ్డపనేని ఇందిరపై గెలుపొందారు. ఇందిర తొలిసారి ఓటమిపాలయ్యారు. తర్వాత 1985లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లోనూ ఇందిరపై అన్నాబత్తుని సత్యనారాయణ గెలిచారు. ఆ టరములో అన్నాబత్తుని సత్యనారాయణ మంత్రిగా చేశారు. 1989 ఎన్నికల్లో నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెస్ (ఐ) తరపున పోటీచేసి అన్నాబత్తుని సత్యనారాయణపై గెలిచారు. 1994లో టీడీపీ అభ్యర్థి డాక్టర్ రావి రవీంద్రనాద్ నాదెండ్ల భాస్కరరావుపై 13,531 ఓట్లతో గెలుపొందారు. 1999లో టీడీపీ తరపున డాక్టర్ గోగినేని ఉమ పోటీచేసి కొణిజేటి రోశయ్యపై గెలిచారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ డాక్టర్ గెలిచారు. 2009లో నాదెండ్ల మనోహర్ గెలుపొందారు. 2014లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిచారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌పై 16,789 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.



కొల్లిపరలో నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్ర భవన సముదాయం

2019 జూన్ నుంచి 2024 జనవరి వరకు అందిన సంక్షేమ పథకాల లబ్ధి

ప్రత్యక్ష నగదు బదిలీ..

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	అందించిన లబ్ధి (కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	25,935	78.70
జగనన్న విద్యాదీవెన	16,863	62.32
జగనన్న వసతి దీవెన	12,451	20.32
వైఎస్సార్ రైతుభరోసా	25,315	126.30
డా.వైఎస్సార్ ఉచిత పంట బీమా	8,692	47.30
వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణం(రైతులు)	8,839	5.52
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	18,202	25.95
వైఎస్సార్ మత్స్యకార భరోసా	84	14.30 (లక్షల్లో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	39,691	456.77
వైఎస్సార్ చేయూత	17,825	78.35
వైఎస్సార్ ఆసరా	40,966	108.32
వైఎస్సార్ సున్నావడ్డీ (డ్వాక్రా)	53,507	16.63
వైఎస్సార్ కాపు నేస్తం	3,966	16.81
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	3,993	10.49
వైఎస్సార్ కళ్యాణమస్తు/తోఫా	64	55 (లక్షల్లో)
డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	14,224	45.34
డా.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	8,333	11.35
హౌసింగ్ (లబ్ధిదారుకు నేరుగా చెల్లింపు)	12,130	82.70
వైఎస్సార్ బీమా	3,212	11.21
వైఎస్సార్ వాహనమిత్ర	1,290	5.71
వైఎస్సార్ నేతన్న నేస్తం	87	62.20 (లక్షల్లో)
జగనన్న చేదోడు	1,673	3.57
తెల్లకార్డుదారులకు కోవిడ్ సాయం	69,426	6.95
జగనన్న తోడు (వడ్డీ)	5,014	54.19 (లక్షల్లో)
ప్రత్యక్ష నగదు బదిలీ మొత్తం	:	1223.54

పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ)

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	అందించిన లబ్ధి (కోట్లలో)
ఇళ్ల స్థలాలు (భూసేకరణ, భూమి అభివృద్ధికి చెల్లించిన పరిహారం)	18,120	394
జగనన్న విద్యాకానుక	10,369	12.54
8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌ల పంపిణీ	1,835	2.67
జగనన్న తోడు (రుణాలు)	11,419	23
జగనన్న గోరు ముద్ద	10,649	10.16
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	17,744	24.07
వైఎస్సార్ కంటివెలుగు	282	52.81 (లక్షల్లో)
ఇంటింటికీ రేషన్	79,860	190.91
పరోక్ష ప్రయోజనాల మొత్తం	:	659

• నియోజకవర్గంలో ప్రత్యక్ష నగదు బదిలీ మొత్తం	:	రూ.1223.54
• పరోక్ష ప్రయోజనాల మొత్తం	:	రూ. 659
• ఇవి కాకుండా అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన వ్యయం	:	రూ. 459
మొత్తం	:	రూ. 2342.54 కోట్లు